## :: " సుందరకాండ పఠనం " - శ్రీ అన్నమయ్య సంకీర్తన :: 10.11.2020 ::

**01.** పల్లవి : జపియించరె సర్వజనులు యీ నామము తమ ।
రపమునో పుణ్యాలకు రామనామము ॥ ॥ జపియించరె ॥

**02.** చరణం : శాంతికరము రామచంద్ర నామము ।
భ్రాంతులణఁచు రామభద్ర నామము ।
వింతసుఖ మిచ్చు రఘువీర నామమూ, భూమి ।
చింత దీర్చునదివో శ్రీరామ నామము ॥ ॥ జపియించరె ॥

**03.** చరణం : కలిదోష హరము రాఘవ నామము సర్వ - ।
ఫలదము సీతాపతి నామము ।
కులక శోభనము కాకుత్స్థనామము అని ।
రలమైన దిదివో రామ నామము ॥ ॥ జపియించరె ॥

**04.** చరణం : గుమితమైనది రఘుకుల నామము, అతి ।
సుముఖము దశరథసుత నామము ।
అమితమై శ్రీ వేంకటాద్రి నాయకుడై ।
రమియించె యీతని రామనామము ॥ ॥ జపియించరె ॥

\- - -